# అవినీతికి సచివాలయమే అండ

- అన్ని ప్రభుత్వ విభాగాల్లో అవినీతి బాగా పెరిగింది
- ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆందోళన



సమావేశంలో మాట్లాడుతున్న జస్టిస్ రెడ్డప్పరెడ్డి. చిత్రంలో పద్మనాభరెడ్డి, రావు చెలికాని

హైదరాబాద్: అన్ని ప్రభుత్వ విభాగాల్లో అవినీతి బాగా పెరిగిందని, అవినీతికి పాల్పడే ఉద్యోగులకు, అధికారులకు సాక్షాత్తు సచివాలయమే అండగా మారిందని ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సుపరిపాలన వేదిక) ఆందోళన వ్యక్తం చేసింది. అవినీతికి పాల్పడుతూ ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిన అధికారులకు సైతం సచివాలయం మద్దతుగా ఉందని, నిందితులపై ఎలాంటి చర్యలు లేకపోవడమే కాకుండా పదోన్నతులు కూడా లభిస్తున్నాయని ఫోరమ్ కార్యదర్శి పద్మనాభరెడ్డి విస్మయం వ్యక్తం చేశారు. శనివారం ఆ సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షుడు జస్టిస్ రెడ్డప్పరెడ్డి, ఉపాధ్యక్షుడు డాక్టర్ రావు చెలికానితో కలసి ఆయన మాట్లాడారు. అనేక రూపాల్లో అవినీతి వ్యవస్థ బలంగా వేళ్లూనుకొని కొనసాగుతోందని అన్నారు. లిక్కర్ మాఫియాలో 1,100 మంది పాత్రధారులుగా ఉన్నప్పటికీ వారిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఆదాయానికి మించిన ఆస్తులు ఉంటే ఉద్యోగిని వెంటనే విధుల నుంచి సస్పెండ్ చేయాలని, అక్రమాస్తులను సీజ్ చేయాలని, అయితే, ప్రభుత్వం ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు. మియాపూర్ భూ కుంభకోణం, నయీమ్ కేసులను సైతం ప్రభుత్వం నీరుగార్చిందని ఆరోపించారు. 'నయీం అక్రమ సంపాదనను రెండు కౌంటింగ్ మిషన్లతో దినమంతా లెక్కించారు. కానీ పోలీసులు మాత్రం రూ.4.30 లక్షలు మాత్రమే లభించినట్లు లెక్క తేల్చారు'అని విస్మయం వ్యక్తం చేశారు.

## అటకెక్కిన ట్రిబ్యునల్

అవినీతికి పాల్పడుతూ దొరికిన అధికారులు, ఉద్యోగులను విచారించి చర్యలు చేపట్టవలసిన ట్రిబ్యునల్ ఫర్ డిసిప్లినరీ ప్రొసీడింగ్స్(టి.డి.పి.)కి గత పదేళ్లుగా న్యాయాధికారిని నియమించలేదని జస్టిస్ రెడ్డప్పరెడ్డి తెలిపారు. మరోవైపు ప్రభుత్వం సైతం అవినీతి అధికారుల విచారణకు నిరాకరిస్తోందని, గత రెండేళ్లలో ఇలా 50 కేసులను నిరాకరించారని పేర్కొన్నారు. 'అవినీతికి పాల్పడే అధికారులను చెప్పుతో కొట్టాలని సీఎం కేసీఆర్ అన్నారు. కానీ తన కళ్ల ముందే సచివాలయంలో బాహాటంగా అవినీతి జరుగుతున్నా స్పందించకపోవడం విచిత్రంగా ఉంది' అని ఆయన పేర్కొన్నారు. మరోవైపు అవినీతి అధికారులపై విచారణ జరిపే కమిషనర్ ఆఫ్ ఎంక్వైరీస్ కూడా పనిచేయడం లేదని, 96 కేసులు దీని పరిధిలో పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. అవినీతి అధికారులపై శాఖాపరమైన విచారణ కూడా జరగడం లేదన్నారు. దీంతో ఎనిమిదేళ్ల క్రితం కేసులు కూడా ఇప్పటికీ అతీగతీ లేకుండా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. 'అవినీతి అధికారులపైన విజిలెన్స్ కమిషన్ ఇచ్చే నివేదికలను ప్రభుత్వం అంగీకరించని పక్షంలో దానిపై చర్చించాలి. తాము ఎందుకు అంగీకరించడం లేదో ప్రభుత్వం సహేతుకంగా వివరించాలి. కానీ ఇప్పటి వరకు ఒక్క కేసుపైన కూడా అలాంటి చర్చ జరగలేదన్నారు. అసలు విజిలెన్స్ కమిషన్ నివేదికలతో విభేదించే కేసులు సీఎం దగ్గరకు కూడా వెళ్లడం లేదని చెప్పారు. పాలనలో అవినీతి తొలగిపోవాలంటే మొదట సచివాలయంలోనే ప్రక్షాళన జరగాలని సూచించారు.

# అవినీతి అధికారులకు సచివాలయం అండ : ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్

**ఖైరతాబాద్ :** లంచం తీసుకుంటూ పట్టుబడ్డా, ఆదాయానికి మించి ఆస్తులతో ఏసీబీ శాఖ పట్టుకున్నా విచారణలో సచివాలయ అధికారులు అడ్డుపడుతూ కేసులను నీరుగారుస్తున్నారని, ఈ విషయమై ముఖ్యమంత్రి వెంటనే చొరవ చూపాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ డిమాండ్ చేసింది. శనివారం లక్డికాపూల్ జీకేఆర్ మెన్షన్‌లోని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ (సుపరిపాలన వేదిక) కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో అధ్యక్షుడు జస్టిస్ రెడ్డప్పరెడ్డి, ఉపాధ్యక్షుడు డాక్టర్ రావ్ చెలికాని, కార్యదర్శి ఎం.పద్మనాభరెడ్డిలు మాట్లాడారు. పట్టుపడ్డ అధికారులపై కేసులు నమోదు చేసి విచారణ అనంతరం విజిలెన్స్ కమిషన్‌కు వివరాలను అందించాల్సి ఉంటుందని, ఈ విజిలెన్స్ కమిషన్ ద్వారా సదరు అధికారిని ప్రాసిక్యూట్ చేసేందుకు ప్రభుత్వ అనుమతి లభించడం లేదన్నారు. సచివాలయంలో పైరవీలు చేసుకుని అవినీతి అధికారులు విచారణ లేకుండా బయటపడుతున్నారని ఆరోపించారు. రెండేళ్లలో దాదాపు 50 అవినీతి కేసుల్లో ప్రభుత్వం అనుమతి నిరాకరించడమే దీనికి ఉదాహరణ అని పేర్కొన్నారు. ప్రభుత్వం విచారణకు అనుమతించని పక్షంలో ముఖ్యమంత్రి అనుమతితో విచారణకు ఎందుకు అంగీకరించలేదనే విషయమై శాసనసభలో ప్రకటించాల్సి ఉన్నా అలాంటిదేమి జరగడం లేదన్నారు. ట్రిబ్యూనల్ ఫర్ డిసిప్లీనరి ప్రొసీడింగ్ (టీడీపీ), కమిషనర్ ఆఫ్ ఎంక్వైరీస్ (సీఓఐ), డిపార్ట్‌మెంటల్ ఎంక్వైరీ శాఖపరమైన విచారణలో 300 కేసుల వరకు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో కఠిన నిర్ణయాలు తీసుకుంటే తప్ప అవినీతిని అరికట్టలేమని పేర్కొన్నారు.

# తప్పుచేస్తే శిక్ష పడుతుందన్న భయం ఉద్యోగుల్లో లేదు: సుపరిపాలన వేదిక

ఈనాడు, హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో అవినీతిని అంతం చేసేందుకు తీసుకుంటున్న చర్యలు ఒక్కటీ లేదని.. లంచం తీసుకుంటున్న ఉద్యోగుల్లో శిక్ష పడుతుందన్న భయం లేకుండాపోతోందని సుపరిపాలన వేదిక(ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్) అధ్యక్షుడు, విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రెడ్డప్పరెడ్డి, విశ్రాంత ఐఎఫ్ఎస్ అధికారి ఎం.పద్మనాభరెడ్డి ఆరోపించారు. శనివారమిక్కడ నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రెండు రాష్ట్రాల సచివాలయాల్లో జరుగుతున్న నిర్లక్ష్యం కారణంగా 300 కేసులు ఏళ్లతరబడి పెండింగ్ పడుతూ వస్తున్నాయన్నారు. అవినీతి నిరోధక శాఖ(అనిశా)ను ఏర్పాటు చేసి రూ.వందలకోట్లు వ్యయం చేస్తున్నారని.. వారు పట్టుకుంటున్న అవినీతి పరులకు మాత్రం శిక్షలు పడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగిని విచారించాలంటే ప్రభుత్వ అనుమతి కావాలన్న నిబంధనల పేరుతో కేసులు నీరుగారిపోతున్నాయన్నారు. అవినీతి రహిత సమాజం రూపొందించాలంటే ముందు తప్పుచేసే వారికి శిక్ష పడుతుందన్న భయం ఉండాలని వారు స్పష్టం చేశారు. సమావేశంలో వేదిక ఉపాధ్యక్షుడు డాక్టర్ రావ్ చెలికాని, ఎంవీ కృష్ణారెడ్డి, న్యాయవాది జీవీరెడ్డి పాల్గొన్నారు.

22/10/17
DC

# TS goes slow on corrupt babus

COREENA SUARES | DC
HYDERABAD, OCT. 21

■ Cases referred to the HoDs take years for clearance and officials are let off with trivial punishments.

Over 50 cases forwarded by the ACB to the Secretariat seeking permission to prosecute corrupt officers have been referred for inquiry in the last two years.

Whenever a government servant is booked while accepting a bribe or in a disproportionate assets (DA) case, the ACB, through its Vigilance Commission forwards a report to the Secretariat for approval to prosecute.

"In 2015-16, the ACB referred about 50 cases to the Secretariat and sought permission for prosecution, which was rejected. The requests were sent to the Commissioner of Inquiries (CoI) and the Tribunal for Disciplinary Proceedings.

While prosecution approval was given in the few cases, the rest have been pending. Records show 91 cases are pending with COI," said former High Court judge Justice Reddappa Reddy, president of the Forum for Good Governance.

■ Page 7: Tribunal has no officer for 3 years

# Tribunal has no officer for 3 years

DC CORRESPONDENT
HYDERABAD, OCT. 21

Over 50 cases forwarded by the Anti-Corruption Bureau to the Secretariat seeking permission to prosecute corrupt officers have been referred for inquiry in the last two years.

Former High Court judge Justice Reddappa Reddy, president of the Forum for Good Governance, said that the disciplinary proceedings tribunal had no judicial officer for three years. As many as 300 cases were pending at the Tribunal, and 100 more in the CoI without any action being taken, Justice Reddy said.

Records show that some ACB trap cases, which which officials were caught taking a bribe, have been pending for seven years in the tribunal. Many times, cases referred to the head of departments takes years for clearance. There are cases where officials have been let off with minor punishments.

Mr M. Padmanabha Reddy, a retired government official who works with the Forum for Good Governance, said, "If the state government differs with the Vigilance Commissioner's report, the file should be marked to the Chief Minister and approval obtained."

He said all cases in which the government differs should be produced in the Legislative Council, where it should explain why it does not agree with the Vigilance Commissioner's report.

"Neither has the CM's approval been taken nor information placed on the floor of the Council, Mr Padmanabha Reddy said.

Dr G. Srinivasulu, Ranga Reddy ACB DSP, said it was mandatory for the agency to seek approval for further prosecution. After ACB booking a corrupt officer conducting a detailed inquiry, the ACB writes to the government for prosecution orders and to file a chargesheet before the court."

## POOR MARKS

■ Data provided by the Tribunal for Disciplinary Proceedings in reply to an RTI query.

| Year | Pending | Cleared |
|---|---|---|
| 2014-15 | 298 | |
| 2015-16 | 294 | 4 |
| 2016-17 | 298 | 0 |

## CASE STATUS

THE REPLY TO AN RTI QUERY PROVIDED BY THE STATE GOVERNMENT'S GENERAL ADMINISTRATION DEPARTMENT ON PENDING CASES HAS STARTLING FACTS

THE DATA IS FROM 2014 TILL SEPTEMBER 30, 2017

| Period | Cases received | Sent for Inquiry | Pending |
|---|---|---|---|
| June 2, 2014 to Dec. 31, 2015 | 23 | 7 | 16 |
| 2015-16 | 29 | 14 | 15 |
| 2016-17 | 56 | 22 | 34 |
| Up to Sept. 30 | 37 | 11 | 26 |
| Total | | | 91 |